www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 8 | గురువారం, 28 మే, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 8 | THURSDAY, MAY 28, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## అర్ధరాత్రి గాలివాన బీభత్సం

• తడిసిముద్దయిన ధాన్యం, మొక్కజొన్న



2 లో..



### హైదరాబాద్‌లో మీరు కట్టిన ఇళ్ల కంటే

## ఎక్కువే నిర్మిస్తాం

• లేదంటే పోటీ చేయను.. నువ్వు సిద్ధమేనా కేటీఆర్..?
• పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు రెండేళ్ల కాంగ్రెస్ సర్కారు సవాల్
• త్వరలో లక్ష ఇళ్లకు సీఎం చేతుల మీదుగా భూమి పూజ
• రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే27:

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ లో కట్టిన ఇళ్ల కంటే వచ్చే రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లను నిర్మించకపోతే వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని.. ఒకవేళ ఎక్కువ ఇళ్లను నిర్మిస్తే కేటీఆర్ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంటారా అని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు రెండేళ్ల కాంగ్రెస్ సర్కారు చేస్తున్న సవాల్ ఇదని వ్యాఖ్యానించారు. బుధవారం సాయంత్రం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్ లోపల తొలి దశలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ జరుగుతుందన్నారు. రెండో దశలో కూడా పట్టణ ప్రాంతాలకు లక్ష ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఓఆర్ఆర్ లోపలున్న 24 నియోజకవర్గాల పరిధిలో ఇళ్ల స్థలాల పరిశీలన ప్రారంభించామన్నారు. 1,000 గజాల నుంచి 25 ఎకరాల వరకు ఉన్న ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్లు నిర్మించి.. ఆడబిడ్డల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని చెప్పారు. పేదల జీవితాల్లో మార్పు కోసమే తాము మిగతా 2లో..

### ప్రతీ గ్రామానికి

# టీ-ఫైబర్ నెట్

• అమెండెడ్ భారత్‌నెట్ కార్యక్రమం కింద అమలు.. రింగ్ ఆర్కిటెక్చర్ విధానంతో నిరంతర సేవలు • కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే27:

రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, ఇంటికి హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం టీ-ఫైబర్ ప్రాజెక్టు వేగవంతంపై దృష్టి సారించింది. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ (ఏబీపీ) కింద ఈ ప్రాజెక్టు అమలు చేయాలని అనుకుంటుంది. ఇందుకు సంబంధించి కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహా ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏబీపీ అమలు ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకువెళ్లారు. ముఖ్యంగా కేంద్రంతో ఒప్పందాన్ని త్వరగా కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదల వేగవంతంపై మాట్లాడారు. అలాగే మండలం నుంచి గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న రింగ్ నెట్‌వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేసే విషయంలో స్పష్టమైన విధానం అవసరమని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి సింధియా రాష్ట్రానికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఈ ప్రాజెక్టులో రింగ్ ఆర్కిటెక్చర్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఒక మార్గంలో అంతరాయం ఏర్పడినా ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సేవలు నిరంతరం కొనసాగించేలా వ్యవస్థను మిగతా 2లో..



## వరి సాగుకు కళ్లెం

• తెలంగాణలో 25 లక్షల ఎకరాలు తగ్గించాలని కేంద్రం టార్గెట్
• దేశవ్యాప్తంగా 2.50 కోట్ల ఎకరాల విస్తీర్ణం తగ్గించే లక్ష్యం
• ప్రస్తుతం రాష్ట్రంలో ఏటా 3కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి • ప్రత్యామ్నాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్

2 లో..

### నేడు ఎన్‌టీఆర్

# విగ్రహావిష్కరణ

• మైత్రీవనం చౌరస్తాలో ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ • జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల హామీ మేరకు ఏర్పాటు • పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే27:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి గురువారం అవిష్కరించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార సమయంలో ఎన్‌టీఆర్ విగ్రహ ఏర్పాటుపై రేవంత్ హామీ ఇచ్చారు. ఎన్‌టీఆర్ అభిమానుల చిరకాల కోరికను తాను నెరవేరుస్తానని చెప్పారు. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన నవీన్ యాదవ్.. ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారుచేయించారు. విగ్రహ పనులను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్‌తో పాటు ఎన్‌టీఆర్ అభిమానులు, కమ్మ కార్పొరేషన్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. 23అడుగుల కాంస్య విగ్రహాన్ని సిద్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ శిల్పి డి.రాజ్‌కుమార్ ఉడయార్ 2 నెలల పాటు శ్రమించి విగ్రహాన్ని సిద్ధం చేశారు. మిగతా 2లో..

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

• పంటల కొనుగోలు లేక దీనావస్థ • వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి • బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి • పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే27:

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో మిగతా 2లో..



## గాంధీభవన్‌లో రసాభాస

• హైదరాబాద్ పార్లమెంట్ సమీక్షలో గొడవ • చొక్కాలు పట్టుకున్న ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ హజ్రీ • ప్రొటోకాల్ విషయంలో ఇద్దరి మధ్య రగడ • తోపులాటలో కిందపడిపోయిన ఫిరోజ్‌ఖాన్ • ఇద్దరిని అడ్డుకునే ప్రయత్నం చేసిన వీహెచ్ • వీహెచ్‌ను తోసేసే ప్రయత్నం, అడ్డుకున్న నేతలు • మంత్రులు పొన్నం, అజారుద్దీన్ సమక్షంలోనే వాగ్వాదం • అజారుద్దీన్ పక్కన కూర్చొనే విషయంలో గొడవ • అర్ధాంతరంగా సమావేశం ముగించిన మంత్రులు

2 లో..



## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

• రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సిఎం వినతి • పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

2 లో..

### సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు

# టిడిపి నాంది

అమరావతి, (వార్త వేదిక సూర్య)-మే27:

విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేనని.. ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్‌ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం 'ప్రజలే దేవుళ్లు' అని 44ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. మిగతా 2లో..



• టిడిపి పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్నీ అద్భుతాలే
• పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం • దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి • మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం • 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం
• మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత • ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం
• 23నెలల్లో రూ.23లక్షల కోట్ల పెట్టుబడులు • వైసిపి హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం
• మహానాడు ప్రారంభ ఉన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు



## కర్ణాటకలో మారుతున్న సమీకరణలు

• సిద్దరామయ్యను తప్పుకోవాలని అధిష్టానం సూచన • నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం
• 30న డికె శివకుమార్ ప్రమాణం చేస్తారన్న ప్రచారం

2 లో..

సంపుటి: 2 సంచిక: 8 వార్త వేదిక సూర్య గురువారం, 28 మే, 2026

## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

న్యూఢిల్లీ, మే27: తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసుకున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత దిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్‌విజయ్ ఫోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

## కర్నాటకలో మారుతున్న సమీకరణలు

న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)-మే27:

కర్నాటకం క్లైమాక్స్‌కు చేరినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు, ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేక్‌ఫాస్ట్ విట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం. కాగా, ఢిల్లీలో ఉన్న డీకే శివకుమార్ బుధవారం మధ్యాహ్నం బెంగళూరు చేరుకుని తిరిగి గురువారం హస్తినకు వెళ్తారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగే బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది.కర్ణాటకలో నాయకత్వ మార్పిడి సజావుగా పూర్తి చేసేందుకు కేంద్ర నాయకత్వం గట్టి కసరత్తే చేస్తోంది. ఇందులో భాగంగా సీఎం సిద్ధరామయ్య సేవలను కేంద్ర స్థాయిలో ఉపయోగించు కునేందుకు వీలుగా ఆయనను రాజ్యసభకు పంపాలని పట్టుదలగా ఉంది. అయితే ఆలోచించుకునేందుకు తనకు కొంత సమయం ఇవ్వాలని సిద్ధరామయ్య కోరినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని కేంద్ర నాయకత్వం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడంతో సిద్ధరామయ్య ఎప్పుడు రాజీనామా చేస్తారు? డీకే ఎప్పటిలోగా ప్రమాణస్వీకారం చేస్తారనే అంశాలు ఆసక్తిరకంగా మారాయి. ఇందులో రెండు ఆప్షన్లు ఉన్నట్టు చెబుతున్నారు. ఒక ఆప్షన్ ప్రకారం ఈనెల 28న కానీ 29న కానీ సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు అందజేసే అవకాశం ఉంది. అదే జరిగితే ఈవారం చివర్లో 30వ తేదీ డీకే కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేయవచ్చు. రెండో ఆప్షన్ ప్రకారం సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకునే విషయంలో జాప్యం తలెత్తవచ్చు. అదే జరిగితే జూన్ 18న రాజ్యసభ ఎన్నికలు జరిగిన తర్వాతే సిద్ధరామయ్య రాజీనామా చేయడం, డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టడం జరుగుతుంది. ఇకపోతే కర్ణాటక నుంచి 4 రాజ్యసభ సీట్లకు ఎన్నికల జరగాల్సి ఉండగా, సంఖ్యాబలం ఆధారంగా 3 సీట్లను కాంగ్రెస్ సునాయాసంగా గెలుచుకుంటుంది. సిద్ధరామయ్యకు ఒక రాజ్యసభ సీటును కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ఆఫర్ ఇచ్చింది. రెండో సీటులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పోటీ చేసే అవకాశం ఉంది. ఖర్గే ప్రస్తుతం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆయన పదవీకాలం త్వరలో ముగియనుంది. కాగా, మడో రాజ్యసభ సీటు డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్‌కు కేటాయించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. కాగా, కొత్త మంత్రివర్గంలో కనీసం ముగ్గురు డిప్యూటీ సీఎంలు ఉండాలని, తద్వారా 'పవర్ బ్యాలెన్స్'కు వీలుంటుందని సిద్ధరామయ్య వర్గం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. డీకే శివకుమార్ చేతిలో ప్రస్తుతం ఉన్న కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్ష పదవిని కూడా ఆ వర్గం కోరుతున్నట్టు చెబుతున్నారు.

# ప్రతీ గ్రామానికి టీ-ఫైబర్ నెట్

(మొదటి పేజీ తరువాయి)

రూపుదిద్దుతున్నారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిరంతర హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మొదటి దశలో ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో నెట్‌వర్క్ దెబ్బతిన్న 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ పునరుద్ధరణ చేపట్టనున్నారు. ఈ క్రమంలో టీ-ఫైబర్ అమలుకు స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టీఫైబర్ ప్రాజెక్ట్ విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇప్పటివరకు రూ.3721.60 కోట్లు ఖర్చు చేశారు. అయితే ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్రం పలు అంశాలపై సూచనలు, అభ్యంతరాలు వ్యక్తం చేయగా.. రాష్ట్రం కేంద్రానికి పలు విజ్ఞప్తులు చేసినట్లు తెలుస్తోంది. అందులో పెండింగ్ బిల్లులు రూ. 121 కోట్లుండగా.. రూ.20 కోట్లను విడుదల చేసింది. మరొక రూ.20 కోట్లు త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. బారత్ నెట్ రెండో దశకు సంబంధించి రూ. 204 కోట్ల నిధుల విడుదల వారంలోపు జరుగుతుందని కేంద్రం స్పష్టం చేసినట్లు తెలిసింది. కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ, ఏబీపీ మార్గదర్శకాల ప్రకారం రూ.997.17 కోట్ల విలువైన రింగ్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ఆస్తులు డిజిటల్ భారత్ నిధికి ఉన్నది ఉన్నట్లు బదిలీ చేయాలి. అయితే ఈ ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం రుణం తీసుకుని నిర్మించిందని, ఈ మొత్తాన్ని రాష్ట్రానికి తిరిగి చెల్లించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలకు సంబంధించిన రూ.260.94 కోట్లను విడుదల చేయాలని కేంద్రాన్ని కోరినట్లు సమాచారం. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి జ్యోతిరాధిత్య మధ్య సరదా సంభాషణ జరిగింది. కాన్ఫరెన్స్ ప్రారంభమవగానే..రేవంత్ మాట్లాడుతూ.. ''రాజాసాబ్.. స్మార్ట్ దికరాయె ఆప్'' (స్మార్ట్‌గా కనిపిస్తున్నారు) అని సరదాగా అన్నారు. ఇందుకు స్పందించిన కేంద్రమంత్రి సింథియా ''హా.. రోజు రన్నింగ్ చేస్తా''నంటూనే.. ' రెడ్డి సాబ్... 'ఆప్ బి ఫిట్ దికరాయె'' (మీరు కూడా ఫిట్‌గా ఉన్నారు) అని నవ్వుతూ అన్నారని తెలిసింది

### ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు : సీఎం రేవంత్

త్యాగనిరతి, దైవభక్తికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్హా) పండుగ సందర్భంగా ముస్లింలకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం చేయడానికి సిద్ధపడిన గొప్ప సంఘటనను స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని సీఎం గుర్తుచేశారు. బక్రీద్ పండుగ మనిషికి త్యాగం, దాతృత్వం, విశ్వాసం, మానవత్వం వంటి గొప్ప విలువలను గుర్తుచేస్తుందని అన్నారు. జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైనా దేవుడిపై నమ్మకంతో సన్మార్గంలో ముందుకు సాగాలనే సందేశాన్ని బక్రీద్ అందిస్తోందని తెలిపారు. తమకు ఉన్నదాంట్లో కొంతైనా అవసరమైన వారికి పంచిపెట్టడంకన్నా గొప్ప దానం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ చాటిచెబుతోందని పేర్కొన్నారు.

# వరి సాగుకు కళ్లెం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే27:

ప్రతియేటా అసాధారణ స్థాయిలో పెరుగుతున్న వరి విస్తీర్ణానికి కళ్లెం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించింది. వరి ధాన్యం అధికోత్పత్తి, నిల్వ సమస్యలు, ఇంతర పంటల విస్తీర్ణం, ఉత్పత్తి తగ్గిపోవడంతో ఆందోళనకు గురవుతున్న కేంద్రం.. పంటల వైవిధ్యంపై దృష్టి సారించింది. ఈ క్రమంలో వరి సాగు అధికంగా ఉండే పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌తోపాటు తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. రాష్ట్రంలో ప్రతియేటా 5 లక్షల ఎకరాల చొప్పున ఐదేళ్లలో 25 లక్షల ఎకరాల వరి సాగు విస్తీర్ణం తగ్గించాలని టార్గెట్ పెట్టింది. దేశ వ్యాప్తంగా ఐదేళ్లలో 2.50 కోట్ల ఎకరాల వరి విస్తీర్ణం తగ్గించాలని లక్ష్యం పెట్టుకోగా.. అందులో తెలంగాణ వాటానే 10 శాతం ఉండటం గమనార్హం. రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతున్న విషయం విదితమే. మూడేళ్లలో రాష్ట్రంలో 16 లక్షల ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం పెరిగింది. 2023-24 ఖరీఫ్‌లో 65 లక్షల ఎకరాలు, యాసంగిలో 52 లక్షల ఎకరాలు కలిపి ఏడాదిలో 117 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. 2024-25 ఖరీఫ్‌లో 66 లక్షల ఎకరాలు, యాసంగిలో 60 లక్షల ఎకరాలు కలిపి ఏడాదిలో 126 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. 2025-26కు వచ్చేసరికి మరింతగా పెరిగింది. ఖరీఫ్‌లో 67 లక్షల ఎకరాలు, యాసంగిలో 66 లక్షల ఎకరాలు కలిపి ఏడాదిలో 133 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. అంటే కేవలం మూడేళ్లలో 16 లక్షల ఎకరాలు పెరిగింది. ప్రతి సీజన్‌కు సగటున కోటిన్నర టన్నుల చొప్పున ఏడాదికి 3కోట్ల టన్నుల వరి ధాన్యం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నదంటే అతిశయోక్తి కాదు. యాంత్రీకరణ, సాగు సులభతరం కావడం, ప్రభుత్వం ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర ఇవ్వడం, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా తమ ఖాతాల్లోకే డబ్బులు జమ అవుతుండడంతో రైతులు వరి సాగుకే మొగ్గు చూపుతున్నారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తుండడం.. వరి సాగు పెరగడానికి మరో కారణమని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా వరి సాగు విస్తీర్ణం, ధాన్యం ఉత్పత్తి ప్రతియేటా అసాధారణ స్థాయిలో పెరుగుతోంది. దీంతో నిల్వలు పెరిగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వ గిడ్డంగుల్లో స్థలం లేకుండా పోయింది. బియ్యం నిల్వలు ఖాళీ చేసేందుకు పీడీఎస్ బియ్యం మూడు నెలల కోటా ఒకేసారి ఇవ్వాల్సి వస్తోంది. అయినా నిల్వలు తరగటం లేదు. పైగా బాయిల్డ్ రైస్ వినియోగం కూడా తగ్గిపోయింది. దీంతో యాసంగి సీజన్‌లో ఉత్పత్తి చేసిన ధాన్యానికి డిమాండ్ లేకుండా పోతోంది. మరోవైపు పప్పు ధాన్యాలు, నూనె గింజల సాగు గణనీయంగా తగ్గిపోయింది. కూరగాయలు కూడా దిగుమతి చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో వరి స్థానంలో ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సమాచారం. అన్ని రాష్ట్రాలు పంటల మార్పిడి విధానాలు అనుసరించాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తుండటం గమనార్హం. వంట నూనెల ఉత్పత్తిలో దేశం వెనకబాటులో ఉంది. దేశంలో వంట నూనెల వార్షిక వినియోగం 260 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా.. ఇందులో 60 శాతం దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా పామాయిల్ వినియోగంలో 95 శాతం దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. దీంతో పామాయిల్ సాగుపై తెలంగాణ ప్రభుత్వం ఎక్కువగా ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో 98,111 హెక్టార్లలో పామాయిల్ సాగవుతోంది. 2026- 27 సంవత్సరానికి మరో 34 వేల హెక్టార్లలో పామాయిల్ సాగుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అయితే క్రూడ్ పామాయిల్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తగ్గించటంతో దిగుమతి సుంకం 27.5 శాతం నుంచి 16.5 శాతానికి తగ్గిపోయింది. దీంతో దిగుమతులకు మరింత ప్రోత్సాహం పెరిగింది. ఈ ప్రభావం దేశీయ క్రూడ్ పామాయిల్ ధరలపై పడింది. దీంతో పామాయిల్ గెలల ధరలు పడిపోతున్నాయి.

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

(మొదటి పేజీ తరువాయి)

రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆరఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

# అర్ధరాత్రి గాలివాన బీభత్సం

- తడిసిముద్దయిన ధాన్యం, మొక్కజొన్న

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే 27:





రాజధాని హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో మంగళవారం అర్ధరాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. పొలాలు, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం, మొక్కజొన్న తడిసిముద్దయ్యాయి. మామిడి పంటకూ నష్టం వాటిల్లింది. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో అత్యధికంగా 13.9సెం.మీ, భూత్పూర్ మండలంలో 11.2 సెం.మీ వర్షపాతం నమోదైంది. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్, నారాయణపేట, నిజామాబాద్, వికారాబాద్, నల్లగొండ జిల్లాల్లోనూ వర్షం దంచికొట్టింది. హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బేగంపేట చీకోటి గార్డెన్ వద్ద చెట్టు పడి కారు ధ్వంసమైంది. వెంగళరావు నగర్‌లో విద్యుత్ స్తంభం పార్కింగ్‌లో ఉన్న కారుపై పడింది. సూర్యాపేట జిల్లా చింతలపాలెంలో గాలి ఉధృతికి భారతమ్మ కాటన్ మిల్లు పైరేకులు ఎగిరి పడి.. ఓ మహిళకు గాయాలయ్యాయి. కోదాడ దుర్గాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఓ హోటల్ పైకప్పు రేకులు ఊడిపడ్డాయి. మేళ్లచెర్వు మండలం రేవూరులో 30 ఇళ్లు దెబ్బతిన్నాయి. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో ఓ ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. ఇంట్లో ఉన్న పలువురికి గాయాలయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ఐకేపీ కేంద్రాల్లోని 9 వేల క్వింటాళ్ల ధాన్యం తడిసిపోయింది. పిడుగుపాట్లకు మహబూబ్‌నగర్ జిల్లాలో పది, నల్లగొండ జిల్లాలో ఐదు పశువులు మృత్యువాతపడ్డాయి. కరీంనగర్‌లో పలుచోట్ల భారీ చెట్లు కూలిపోయాయి. కామారెడ్డి జిల్లాలో పలు మండలాల్లో ధాన్యం, మొక్కజొన్న కొనాలని రైతులు రాస్తారోకో చేశారు. ప్రభుత్వ అసమర్థత, ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం వల్లే రైతుల కష్టం నీళ్లపాలవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు ఏర్పాట్లు: సీఎం రేవంత్:

వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. కల్లాల్లో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

### నేటి నుంచి మళ్లీ ఎండల తీవ్రత!

భానుడి భగభగలతో నిప్పులకుంపటిలా మారిన రాష్ట్రంలో వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి ప్రజలకు బుధవారం ఉపశమనం లభించింది. కొన్ని జిల్లాల్లో 10 డిగ్రీల మేరకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం నుంచి భానుడి భగభగ మళ్లీ మొదలవుతుందని, ఈ నెల 31 వరకు వడగాలుల తీవ్రత ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

(మొదటి పేజీ తరువాయి)

సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరినిచిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తంచేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23నెలల్లో రూ.23లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. విటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు.

## నేడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ ఆంక్షలు..

విగ్రహావిష్కరణ, బహిరంగ సభ నేపథ్యంలో మైత్రీవనం పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలను విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్‌డేవిస్ తెలిపారు. మే 28 గురువారం రాత్రి 10 గంటల వరకు మైత్రీవనం జంక్షన్‌లో ఆంక్షలుం టాయని తెలిపారు. అమీర్‌పేట్, సత్యం థియేటర్, ఎస్ఆర్‌నగర్, సారథీ స్టూడి యోస్ వైపు నుంచి జూబ్లీ చెక్ పోస్ట్ వైపునకు వచ్చే వాహనాలను వెంగళరావునగర్, కళ్యాణ్‌నగర్, కృష్ణకాంత్ పార్క్ వైపునకు పంపుతారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు సత్యం థియేటర్ వైపు నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్లే వాహనాలను పంజాగుట్ట మీదుగా చెక్‌పోస్ట్ వైపునకు పంపుతారు. యూస్‌ఫగూడ నుంచి మైత్రీవనం వైపునకు వచ్చే వాహనాలను కృష్ణకాంత్ పార్క్, కళ్యాణ్ నగర్ వైపునకు మళ్లించారు. యూస్‌ఫగూడ బస్తీ వైపు నుంచి అమీర్‌పేట్‌కు వచ్చే వాహనాలను అల్‌సభా హోటల్ నుంచి వెంగళ్‌రావ్ నగర్ వైపునకు పంపుతారు. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకొని, ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని కోరారు.

## హైదరాబాద్‌లో మీరు కట్టిన ఇళ్ల కంటే ఎక్కువే నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే తాము ఓట్లు అడుగుతామని.. బీఆర్ఎస్ ఇళ్లు కట్టిన ప్రాంతాల్లోనే ఓట్లు అడగడానికి వారు సిద్ధమా..? అని నిలదీశారు. గత పాలకులు అక్కడక్కడ ఊరికి ఐదో, పదో ఇళ్లు మాత్రమే నిర్మించి పేదలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. వారు కట్టించిన ఇళ్లలోనూ లబ్ధిదారులు ఉండలేని పరిస్థితి ఉందని, 20 వేల ఇళ్లు అసంపూర్తిగా నిర్మించి వదిలేశారన్నారు. ఆ సమస్యలన్నీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తోందని చెప్పారు. పొన్నం మాట్లాడుతూ.. తెలంగాణలో 12 వేల గ్రామ పంచాయతీల్లో పది వేల పంచాయతీల్లో ఇక్క ఇల్లు అయినా కట్టారా అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 12 వేల పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించిందన్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని జియాగూడ పోలీసు క్వార్టర్స్, మంగార్ బస్తీ బాంబే కాలనీ, నాంపల్లి రెడ్‌హిల్స్, పోలీస్ క్వార్టర్స్, ఫలక్‌నుమాలో 2 బీహెచ్‌కే డిగ్నిటీ కాలనీ, బండ్లగూడ మండలంలోని ఫారుఖ్‌నగర్ ఖాళీ స్థలాలను, మలక్‌పేటలో శిథిలావస్థకు చేరిన కాలాడేరా బీ బ్లాక్స్‌లోని ఆర్అండ్‌బీ క్వార్టర్స్‌ను మంత్రి పొంగులేటి పరిశీలించారు. ఆయనతో పాటు మంత్రి అజారుద్దీన్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఎమ్మెల్యేలు అహ్మద్ బలాల, మాజిద్ హుస్సేన్, మహ్మద్ ముబీన్ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని పేదల సొంతింటి కలను నెరవేర్చడమే సర్కారు ధ్యేయమని చెప్పారు.

## గాంధీభవన్‌లో రసాభాస

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే27:

హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, విహెచ్, ఎమ్మెల్సీలు బల్మూరి, అద్దంకి దయాకర్‌ల సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజీ బాహాబాహీకి దిగారు. ప్రొటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఉస్మాన్ అల్ హజీ నెట్టివేయడంతో ఫిరోజ్‌ఖాన్ కిందపడిపోయారు. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వీహెచ్ యత్నించారు. ఆయన్ను కూడా నెట్టివేసేలా వ్యవహరించడంతో నేతలు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో మంత్రి అజహరుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్ సర్ ప్రక్రియపై చర్చించేందుకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు వేదికైంది. పార్టీ సీనియర్ నేత, మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పక్కన కూర్చొనే విషయంలో కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, కార్వాన్ ఇన్ చార్జ్ ఉస్మాన్ అల్ హజీల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. మొదట ఇద్దరి మధ్య మాటల యుద్ధంతో ప్రారంభమైన ఈ గొడవ కాస్తా శృతిమించి ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకునే వరకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఆగ్రహంతో ఉస్మాన్.. ఫిరోజ్‌ఖాన్‌ను గట్టిగా తోసేయడంతో ఆయన ఒక్కసారిగా కిందపడిపోయారు. గాంధీభవన్ లో సీనియర్ నేతల సమక్షంలోనే ఈ రసాభాస జరగడంతో అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. ఈ గొడవ మరింత పెద్దది కాకుండా ఉండేందుకు అక్కడే ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు (వీహెచ్) వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఆవేశంలో ఉన్న నేతలు వీహెచ్‌ను కూడా పక్కకు తోసేసేందుకు ప్రయత్నించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. వెంటనే అప్రమత్తమైన మిగతా కాంగ్రెస్ నాయకులు, భద్రతా సిబ్బంది మధ్యలో దూరి ఇరువర్గాలను విడదీయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

సంపుటి: 2 సంచిక: 8 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ గురువారం, మే 28, 2026



## గర్భిణీలకు రక్త పరీక్షలు, ఎనీమియా గురించి అవగాహన

తుర్కపల్లి మే 27 వార్తా వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మహిళా వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తునికి సులోచన మాట్లాడుతూ గర్భిణీలకు రక్త పరీక్షలు, ఎనీమియా గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళా వారోత్సవాలను ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వంటల కాంపిటీషన్ నిర్వహించి తల్లులకు పౌష్టికాహారాల విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్యామల, భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం సంధ్యారాణి ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఉచిత యోగ మెడిటేషన్ సెంటర్ ను యువత సదివినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ మే 27 వార్తా వేదిక సూర్య





చౌటుప్పల్ మండల పరిధిలోని ఎస్ లింగోటం గ్రామంలో సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ, మెడిటేషన్ సెంటర్ను విద్యార్థులు, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పతాంజలి యోగ సమితి జిల్లా ఉపాధ్యక్షులు పల్సం పాపయ్య గౌడ్ అన్నారు. బుధవారం పత్రిక పట్టణంలో తెలిపారు. వేసవిదృష్ట ఈ అవకాశాన్ని విద్యార్థులు విరివిగా ఉపయోగించుకోవాలన్నారు. యోగాతో ఆరోగ్యం పది కాలాలపాటు పదిలం గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిగ్నల్ వద్దే బస్సుల స్టాపింగ్

### చంద్రాయణగుట్ట, మహబూబ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారుల తీవ్ర ఇబ్బందులు.

రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :



నగరంలోని మెహిదీపట్నం, జూ పార్కు వైపుల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను సిగ్నల్ టర్నింగ్ వద్దనే ఆపడం వల్ల చంద్రాయణగుట్ట వైపు వెళ్లే వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు కూడా దీనివల్ల తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో చంద్రాయణగుట్ట వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను సిగ్నల్‌కు కొద్దిదూరంలో ఎడమవైపు ఉన్న హోటల్ ముందు బస్టాప్ వద్ద ఆపేవారని, దీంతో ట్రాఫిక్ సమస్యలు చాలా తక్కువగా ఉండేవని ప్రజలు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం బస్సులను నేరుగా టర్నింగ్ వద్దనే నిలిపివేయడంతో ఆ ప్రాంతంలో నిత్యం భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. రోడ్డు దాటడానికి ప్రయత్నించే పాదాచారులకు కూడా ఇది ఎంతో ప్రమాదకరంగా మారిందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీసీ అధికారులు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలి. సిగ్నల్‌కు కొద్దిదూరంలో ఎడమవైపు ఉన్న ఫంక్షన్ హాల్ సమీపంలో బస్సులను ఆపేలా తగిన చర్యలు తీసుకొని, తమ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు అభివృద్ధి (బీసీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్) సలహాదారుగా నియ మితులైన సీనియర్ నాయకులు వి. హనుమంతరావు ని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హనుమంతరావుకి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని బీసీ సంక్షేమ కార్య్ర కమాలు, అభివృద్ధి అంశాలు మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ఇరువురు ప్రత్యేకంగా చర్చించారు. బీసీల సంక్షేమం, అభ్యున్నతికి హనుమంతరావు అనుభవం ఎంతో దోహదప డుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని గింజను కొనుగోలు చేస్తాం : ప్రభుత్వ విప్



తుర్కపల్లి, మే 27 వార్తా వేదిక సూర్య

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం కు దాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉంచిన ధాన్యం తడవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ వెంటనే కొనుగోలు కేంద్రానికి చేరుకొని రైతులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎలాంటి అధైర్యానికి గురికా వద్దని ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని భరోసాని ఇచ్చారు. అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నారని, రైతు శ్రమ వృధా కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా వెంటనే అదనపు లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు నూతనంగా వంగా పెల్లి గోదాములో దాన్యం నిల్వ చేసేందుకు వెసులుబాటు కల్పించడం జరిగిందని లారీ కాంట్రాక్టర్లతో మాట్లాడి బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల్లో ఉన్న ధాన్యాన్ని అదనపు లారీలతో లోడు చేసి వంగపల్లి గోదాంలో ఆన్ లోడ్ చేయవలసిందిగా తెలిపారు. రైతులు రోజులు తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి రాకూడదని ధాన్యం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసినట్టు తెలిపారు .రైతుల ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గోదాం వద్ద అన్లోడ్ విషయంలో ఏ అధికారి, ఏ కాంట్రాక్టు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని అన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో కూడా రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు .ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వ విప్పుకు తమ సమస్యలను వివరించగా వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచులు సోముల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్, ధరావత్ రమేష్ ,నాయక్ బానోతు బుల్లి వీరన్న, నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్ ,దేవరుప్పల ఐలయ్య, రామగోని వెంకటేష్ గౌడ్, రైతులు పాల్గొన్నారు

# ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ అనురాజ్ జయంతి

తుర్కపల్లి మే 27 వార్తా వేదిక సూర్య

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వేగవంతంగా రవాణా చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి, తుర్కపల్లి గ్రామాల్లో గల ఐకెపి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ,ఇంకా ఎంత ధాన్యం నిలువలో ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎటువంటి ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజుకు తూకం వేసిన ధాన్యానికి అనుగుణంగా సరిపడ లారీలను అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను ప్రశ్నించారు. ప్రతిరోజు కనీసం నాలుగు లేదా ఐదు లారీల వరకు ధాన్యాన్ని కాంట వేసి మిల్లులకు పంపించాలని అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిలువలు పేరుకు పోకుండా నిరంతరం రవాణా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు.

వర్షాల కారణంగా ఎక్కడైనా తడిసిన ధాన్యం ఉన్నా కూడా రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు దాన్యం విక్రయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంపై కవర్లను కప్పి ఉంచాలని, త్వర త్వరగా లారీలను తెప్పించి రవాణా వేగవంతంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు నిర్వాహకులకు తగు సూచనలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి తహసిల్దార్ రవికుమార్ ,ఆర్ ఐ జహంగీర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ,రైతులు పాల్గొన్నారు

# గ్రామీణ యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణ




## డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి చైర్మన్, స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ

చౌటుప్పల్:

గ్రామీణ యువత స్వయం సమృద్ధి సాధించేందుకు నైపుణ్య శిక్షణ ఉచితంగా అందిస్తున్నామని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ లో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు స్థానిక పురపాలక చైర్ పర్సన్ మోగదాల పావని తో కలిసి సర్టిఫికెట్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ 1995లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు దూర దృష్టితో గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని జలాల్పురం గ్రామంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను 100 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించారని తెలిపారు. ఈ సంస్థలో 18 రకాల వృత్తి విద్య కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. 400 మందికి హాస్టల్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మంచి విద్యా అవసరం అన్నారు. మహిళలు కూడా స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందినట ్యితే వారికి కుటుంబంలో గౌరవం ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.

లి పురపాలిక చైర్ పర్సన్ మోగుదల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, తాను



కూడా స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందాలని తెలిపారు. టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ పొందిన మహిళలు ఈ వృత్తి ద్వారా ఆదాయం సంపాదించాలని సూచించారు. చౌటుప్పల్ లైన్స్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా అధ్యక్షత వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథ్, లయన్స్ జోనల్ చైర్మన్ పోలోజు శ్రీనివాసచారి, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలువేరు మంగయ్య, గోశిక కరుణాకర్, లయన్స్ క్లబ్ సభ్యులు, ఇన్స్ట్రక్టర్ రుద్ర బాలభారతి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## రమాభాయి అంబేడ్కర్ 41వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నివాళులు

రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :

భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాభాయి అంబేద్కర్ 41వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు క్రాంతి కిరణ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామ చంద్రరావు హాజరై రమాభాయి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతం రావు, దాసరి మల్లేష్, పాపారావు, గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈ.వేణుగోపాల్ హాజరై య్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక ఉద్యమాల్లో రమాభాయి అంబేద్కర్ అందించిన మద్దతు, త్యాగాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. కార్యక్రమంలో రమాభాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## గగన్‌పహాడ్‌లో పెండింగ్ అభివృద్ధి పనులపై డీఈతో బీఆర్ఎస్ నాయకుల భేటీ

### - సీసీ రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి

రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ మున్సిపల్ పరిధిలోని గగన్‌పహాడ్ గ్రామం వివేకానంద స్ట్రీట్, వికార్ సెక్షన్ కాలనీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులు మరియు వీధి దీపాల సమస్యలపై బుధవారం బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ డీఈను కలిసి వినతి పత్రం అందజేశారు.కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని నాయకులు అధికారులను కోరారు. దీనిపై స్పందించిన డీఈ సమస్యలను పరిశీలించి త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, సరికొండ దుర్గేష్, వీర్లపల్లి నవీన్ కుమార్, వల్లూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కార్డుల పేరుతో 50 మంది భవన కార్మికులకు మోసం..!

**- డబ్బులు తీసుకుని రెండు నెలలైనా కార్డులు ఇవ్వని మీసేవ నిర్వాహకుడు**

**- నారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి -- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బి. వెంకటయ్య**

రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్ దేవ్‌పల్లి పరిధిలోని వురంగడ్డ బస్తీలో నివసిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసి, నెలలు గడిచినా కార్డులు ఇవ్వకుండా మోసం చేసిన మీసేవ నిర్వాహకుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బి. వెంకటయ్య డిమాండ్ చేశారు. వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. స్టేట్ లేబర్ ఆఫీస్ వెనుక ఉన్న మీసేవ కేంద్రం నిర్వహిస్తున్న నారాయణను కలిసి తమ బస్తీలోని సుమారు 50 మంది భవన కార్మికులకు లేబర్ కార్డులు చేయిం చాలని కోరారు. కార్మికులందరూ రోజువారీ కూలి పనులు చేసుకుంటూ అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్న పేదవారేనని, ప్రభుత్వ పథకాలు అందుకోవాలంటే లేబర్ కార్డులు అవసరమని వివరించినట్లు తెలిపారు. దీంతో నారాయణ 5 ఏప్రిల్ న బస్తీకి వచ్చి కార్మికుల ఆధార్, ఇతర పత్రాలు తీసుకుని ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేశాడని, ప్రతి ఒక్కరి వద్ద నుంచి ఆన్లైన్ ఖర్చుల పేరుతో డబ్బులు తీసుకుని స్లిప్పులు ఇచ్చాడని పేర్కొన్నారు. వారం రోజుల్లో కార్డులు వస్తాయని చెప్పిన నారాయణ, రెండు నెలలు గడిచినా ఇప్పటికీ కార్డులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రతిరోజూ తన ఇంటి చుట్టూ తిరుగుతూ కార్డుల గురించి ప్రశ్నిస్తున్నారని, దీంతో తాను కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని వెంకటయ్య వాపోయారు. ఈ విషయంపై నారాయణను నిలదీయగా శంషాబాద్ ఏఎల్ఓ కార్యాలయం నుంచి ఆన్లైన్ అప్లికేషన్లు డిలీట్ అయ్యాయి. అని సమాధానం చెప్పాడన్నారు. అయితే ఏఎల్ఓ అధికారులను సంప్రదించగా అలాంటి విషయం తమకు తెలియదని చెప్పినట్లు తెలిపారు.

ప్రభుత్వం కల్పిస్తున్న కార్మిక సంక్షేమ పథకాల హక్కులు పేద భవన కార్మికులకు అందకుండా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీసేవ నిర్వాహకుడు నారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకుని, అతని మీసేవ అనుమతిని వెంటనే రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో బాధిత కార్మికులతో కలిసి డీసీఎల్ స్టేట్ లేబర్ ఆఫీస్ ఎదుట భారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఏఎల్ఓ కార్యాలయానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దీపక్, గోపాల్, నరేష్ తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు

# నార్సింగ్ పరిధిలో నీటి సమస్యలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమీక్ష

**- ప్రతి ఇంటికి సకాలంలో మంచినీరు అందించాలని అధికారులకు ఆదేశాలు**

రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :



నార్సింగ్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హెచ్‌డబ్ల్యూఎస్‌బీ అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో బోర్లలో నీటి మట్టం తగ్గడంతో కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడారు.

ప్రతి ఇంటికి సకాలంలో సరిపడా మంచినీరు అందేలా చర్యలు చేపట్టాలని సూచించిన ఎమ్మెల్యే, ముఖ్యంగా మణికొండ నెక్నాంపూర్ డివిజన్‌లో నీటి కొరత సమస్య కొంత మేర ఉన్నట్లు గుర్తించారు. అక్కడ ప్రస్తుతం నీటి సరఫరా కొనసాగుతున్నప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరఫరా సమయాన్ని తగ్గించవద్దని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ఇక మణికొండ, నెక్నాంపూర్ ప్రాంతాల్లో రోజురోజుకు జనాభా మరియు నివాస సముదాయాలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ అవసరంపై స్థానిక నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ బూదోలు శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాల్‌రెడ్డి, ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, శ్రీపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్య దినోత్సవం సందర్భంగా "మిషన్ మిలియన్ హార్ట్స్" ప్రారంభం




## సిపిఆర్ అవగాహన, హీట్ స్ట్రోక్ నివారణపై మెడికవర్ భారీ వాక్‌థాన్



రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :

ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మెడికవర్ హాస్పిటల్స్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో సిపిఆర్ అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ చర్యలు మరియు హీట్ స్ట్రోక్ నివారణపై భారీ అవగాహన వాక్‌థాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా "మిషన్ మిలియన్ హార్ట్స్" పేరుతో ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ఈ వాక్‌థాన్‌లో వైద్యులు, నర్సులు, ఆరోగ్య సిబ్బంది, మెడికల్ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించడం, సిపిఆర్ ప్రాముఖ్యత, బేసిక్ లైఫ్ సపోర్ట్ (బి ఎల్ ఎస్ ) వంటి ప్రాణరక్షణ నైపుణ్యాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. నయన్ శ్రీరాముల మాట్లాడుతూ, గుండెపోటు లేదా అత్యవసర పరిస్థితుల్లో మొదటి కొన్ని నిమిషాలే అత్యంత కీలకమని తెలిపారు. సరైన సమయంలో సి పి ఆర్ అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. "మిషన్ మిలియన్ హార్ట్స్" ద్వారా వచ్చే ఏడాది ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం నాటికి 10 లక్షల మందికి సిపిఆర్ మరియు బేసిక్ లైఫ్ సపోర్ట్ శిక్షణ అందించడం లక్ష్యమన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో హీట్ స్ట్రోక్ నివారణపై కూడా ప్రత్యేక అవగాహన కల్పించారు. శరీరానికి తగినంత ద్రవాలుతీసుకోవడం, ఎండలో ఎక్కువసేపు ఉండకపోవడం, హీట్ స్ట్రోక్ లక్షణాలను గుర్తించడం, సమయానికి వైద్య సహాయం పొందడం వంటి అంశాలపై ప్రజలకు సూచనలు అందించారు. సమాజంలో అత్యవసర వైద్య అవగాహన పెంపొందించడం, ప్రాణరక్షణ చర్యలపై ప్రజలను చైతన్యపరచడం లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.

# మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి



**- రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కె. యేసు రత్నం డిమాండ్**




రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఒ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి నేతృత్వంలో కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కె. యేసు రత్నం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని, రెండో పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న అన్ని వర్గాల కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్లలో అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.18 వేల వేతనం, మున్సిపాలిటీలలో రూ.16,500 వేతనం అమలు చేస్తున్నప్పటికీ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇవి సరిపోవడం లేదన్నారు.

కార్మికుల జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సూపర్‌వైజర్లను స్కిల్డ్ కార్మికులుగా గుర్తించి వారికి రూ.30 వేల కనీస వేతనం అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 15 క్యాజువల్ లీవులు, 8 జాతీయ పండుగ సెలవులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలను వెంటనే అమలు చేయాలని, మున్సిపల్ పరిధిలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని విజ్ఞప్తి చేశారు. పని భారం పెరగడంతో కార్మికులు తీవ్ర ఒత్తిడులకు గురవుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జి. సంజీవ్, అంజయ్య, రోజా, హరి గౌడ్, కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్, రఘు తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ను కలిసిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, మే 27(వార్త వేదిక సూర్య)



మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల బుధవారం మారేడ్‌పల్లి జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో జోనల్ కమిషనర్ మంగతాయారు గారిని కలిసి డివిజన్‌లోని నాలాల్లో మట్టి పూడికతీత పనులు చేపట్టకపోవడంతో రానున్న వర్షాకాలంలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని తెలిపారు. వెంటనే నాలాల పూడికతీత పనులను ప్రారంభించాలని ఆమె జోనల్ కమిషనర్‌ను కోరారు. అలాగే మహ్మద్‌గూడా నాలా రిటైనింగ్ వాల్ పనులను తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. తాను స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ఉన్న సమయంలో నాలాల పునరుద్ధరణ కోసం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. గతంలో వర్షాల కారణంగా జరిగిన నష్టాలను గుర్తుచేస్తూ, ప్రజల భద్రత దృష్ట్యా పనులను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ (ఎలక్టోరల్ రిటర్నింగ్ ఆఫీసర్) జ్యోతి గారిని కలిసి ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జ్యోతి గారు మాట్లాడుతూ, జూన్ 24 నుండి జూలై 25 వరకు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మంగతాయారు, డిప్యూటీ కమిషనర్ జ్యోతి బిఅర్ఎస్ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు



# గగన్‌పహాడ్‌లో పెండింగ్ అభివృద్ధి పనులపై డీఈతో బీఆర్ఎస్ నాయకుల భేటీ

**- సీసీ రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి**

రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ మున్సిపల్ పరిధిలోని గగన్‌పహాడ్ గ్రామం వివేకానంద స్ట్రీట్, వికార్ సెక్షన్ కాలనీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులు మరియు వీధి దీపాల సమస్యలపై బుధవారం బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ డీఈను కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని నాయకులు అధికారులను కోరారు. దీనిపై స్పందించిన డీఈ సమస్యలను పరిశీలించి త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, సరికొండ దుర్గేష్, వీర్లపల్లి నవీన్ కుమార్, వల్లూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. 2020 సంవత్సరంలో నమోదైన క్రైమ్ నంబర్ 1760/2020, ఎస్‌సీ నంబర్ 338/2021 కేసును విచారించిన రాజేంద్రనగర్‌లోని రంగా రెడ్డి జిల్లా అత్యాచారం మరియు పోక్సో చట్టం కేసుల విచారణ ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు నిందితుడిని దోషిగా తేల్చింది. కోర్టు తీర్పు ప్రకారం సయ్యద్ యూసుఫ్ (46), ఆటో డ్రైవర్, ఘౌస్ నగర్, బండ్లగూడ నివాసికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించింది. అలాగే బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ కేసులో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఒ ఎం. ముత్తు యాదవ్ పర్యవేక్షణలో విచారణ జరిగింది. అప్పటి దర్యాప్తు అధికారి, ప్రస్తుతం పదవీ విరమణ పొందిన ఏసీపీ కె. అశోక్ చక్రవర్తి దర్యాప్తు నిర్వహించారు. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సమర్పణతో నిందితుడికి శిక్ష పడినట్లు పోలీసులు తెలిపారు. ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. వెంకటేశ్వర్ రెడ్డి వాదనలు వినిపించగా, సీడీఓ వి. కృష్ణయ్య, సమన్లు నిర్వహించిన వై. నరసింహులు, లైజన్ అధికారులుగా డబ్ల్యూఎస్ఐ జ్యోతి, ఏఎస్ఐ బి. శివారెడ్డి పాల్గొన్నారు.

## మోండా డివిజన్లో మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పర్యటన

సికింద్రాబాద్, మే 27(వార్త వేదిక సూర్య)



మోండా మార్కెట్ డివిజన్ బురుగుశెట్టి బజార్ లో జరుగుతున్న సిసి రోడ్ పనుల నేపథ్యంలో అక్కడ ఉన్న విద్యుత్ స్తంభం నెలకొరగడంతో వెంటనే ఈ విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అక్కడికి చేరుకుని విద్యుత్ శాఖ అధికారులతో పర్యటించి నూతన విద్యుత్ స్తంభం వేయించారు. అనంతరం ఆమెకు బస్తి వాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు

సంపుటి : 2 సంచిక: 8 వార్త వేదిక సూర్య హైదరాబాద్ గురువారం, మే 28, 2026



## ముస్లిం సోదరి సోదరిమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

### టియుటిఎఫ్ రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి - సయ్యద్ రూహి

సికింద్రాబాద్, మే 27(వార్త వేదిక సూర్య)

ముస్లిం సోదరి సోదరిమణులకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి, ఎంపిపిఎస్ ఆర్కెపురం ఎస్జిటి సయ్యద్ రూహి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కరుణ, త్యాగం, భక్తి విశ్వాసాలకు ప్రతీక బక్రీద్. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అదేవిధంగా పేదలకు దానధర్మాలు చేయాలనే గొప్ప ధ్యేయంతో ఏర్పాటుచేసిన పండుగ బక్రీద్ అని పేర్కొన్నారు. ఆ యొక్క అల్లా ఆశీస్సులు మీకు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.

## జూలై 7 ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### - శంషాబాద్‌లో గోటు విలేజ్ కార్యక్రమ ముఖ్య కార్యకర్తల సమావేశం

రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ మండల్ మరియు మున్సిపల్ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో గోటు విలేజ్ కార్యక్రమ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జూలై 7న జరగనున్న ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు నూతన కమిటీల ఏర్పాటు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంఆర్పీఎస్ ఉద్యమాన్ని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని, యువతను ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామాల్లో సంఘటితంగా కార్యక్రమాలు నిర్వహించి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు కొత్తూరు రమేష్ మాదిగ, మంగళం రత్నం మాదిగ, జిల్లా నాయకులు రాచమల్ల చిట్టిబాబు మాదిగ, శంషాబాద్ మండల ఎంఆర్పీఎస్ ఇన్‌చార్జ్ ఎర్ర నిఖిల్ మాదిగ, పాలమాకుల గ్రామ అధ్యక్షులు గూడెపు రమేష్ మాదిగ, పోతగల బాలరాజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, మే 27 (వార్తా వేదిక సూర్య )



నకిరేకల్ పట్టణంలోని బైపాస్ రోడ్డు పై పద్మశాలి కాలనీ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలకు కారణమవుతున్న ప్రదేశాన్ని తాత్కాలికంగా మూసివేయడం జరిగింది. అనంతరం కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా అండర్‌పాస్ రోడ్డును ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు. వాహన దారుల భద్రత దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భద్రత ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం శాశ్వత పరిష్కార మార్గాలను రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకొని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు భద్రతా ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అండర్‌పాస్ రోడ్డు ఇరువైపులా ఉన్న రోడ్డును విస్తరించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూల స్పందన

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతిపై వెంటనే అధికారులకు ఆదేశాలు



రాజేంద్రనగర్, మే 27 ( వార్త వేదిక సూర్య ) :

శంషాబాద్ మండలంలోని బహదూర్గుడా, ఘన్సిమియా గూడా గ్రామాల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేకంగా కలిసి, ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన ముఖ్యమంత్రి, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అలాగే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో సమస్యను సమగ్రంగా సమీక్షించి, పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలపై ముఖ్యమంత్రి తక్షణ స్పందన చూపి సానుకూల నిర్ణయం తీసుకోవడం పట్ల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతాంగానికి వెన్నుపోటు పొడిచిన బీజేపీ



### ఏ.ఐ.కె.ఎం.ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్

### ఎం.ఎస్.పీ ఆర్డర్ ప్రతులను దగ్ధం చేసి రాస్తారోకో నిర్వహించిన అఖిల భారత రైతు - కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్)

నల్లగొండ బ్యూరో, మే 27 (వార్తా వేదిక సూర్య )

దేశంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ విధ్వంసానికి పూనుకుంటుందని అఖిల భారత రైతు – కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మండిపడ్డారు. నకిరేకల్ పట్టణంలోని కడపర్తి మెయిన్ రోడ్డు వద్ద అఖిల భారత రైతు – కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) జాతీయ కమిటీ పిలుపుమేరకు రాస్తారోకో నిర్వహించి, ఎం.ఎస్.పీ ఆర్డర్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా అఖిల భారత రైతు – కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలు అనుసరించి, వ్యవసాయ రంగాన్ని దివాలా తీయిస్తుందని అన్నారు. 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచడానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు. రైతాంగం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ రైతుల గోసను పరిగణలోకి తీసుకోకుండా కంటి తుడుపు చర్యగా నామమాత్రం పెంచుతూ నిర్ణయం చేయడం అంటేనే రైతాంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టడమేనని అన్నారు. విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుల మందులు, కూలీల వేతనాలు, డీజిల్,విద్యుత్,సాగునీరు మొదలైన ఉత్పత్తి కారకాల ధరలు ఆకాశానంటుతున్న ఎం ఎస్ పి ఎ 2 ం ఎఫ్ . ఎల్ ప్రకారం ధరలు నిర్ణయించడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఎం.ఎస్.పి కి రైతులు పెట్టిన పెట్టుబడులకు ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పండించే సాధారణ, ఏ గ్రేడ్ వరి పంటలకు 72 రూ,,లు, మొక్కజొన్న 10, పత్తి 557, పెసల్లు 12 రూ,,లు మాత్రమే పెంచడం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. ప్రభుత్వం అమెరికా డబ్ల్యూటీవో ఒత్తిడికి తలొగ్గి వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వలన అన్ని రకాల పంటల ఉత్పత్తులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. ఇప్పటికే రైతులు, కూలీలు చేసిన అప్పులు తీర్చలేక, పండించిన పంటలకు ధరలు లేక రోజుకి 173 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని కనీస మద్దతు ధర కల్పిస్తూ ఎంఎస్పి చట్టం చేయాలని రైతాంగం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతే దేశానికి వెన్నెముకంటూనే రైతుకు వెన్నుపోటు పొడిచే మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జ్వాలా వెంకటేశ్వర్లు అంబటి చిరంజీవి ఉపాధ్యక్షులు గజ్జి రవి వేముల శంకర్ జిల్లా కోశాధికారి పుట్టసత్యం పివో డబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర,నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి, బూరుగు సత్తయ్య, రావుల లింగయ్య, దేవరకొండ జానయ్య, సముద్రాల సైదమ్మ, శారద, బొంగరాల నరసింహ, కొండి యాదగిరి రెడ్డి, చెరుకు సైదులు, పిట్టల అనిల్, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి



### పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ అమలు చేయాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నల్లగొండ బ్యూరో, మే 27 (వార్తా వేదిక సూర్య )

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వివిజీ రాంజీ చట్టాన్ని చేసి గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ పట్టణ మహాసభ సుందరయ్య భవన్ లో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఐలయ్య మాట్లాడుతూ వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి తెచ్చిన వివిజీ రాంజీ పథకాన్ని రద్దుచేసి యధావిధిగా ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని పేదలకు ఇస్తున్న 12 వేల రూపాయలను పట్టణ పేదలకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు జీవనోపాధి కోసం గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు వచ్చి పట్టణాల్లో ఉంటున్న నిరుపేదలకు ప్రభుత్వం 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి పది లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు అర్హులైన పేదలందరికీ అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని ఒంటరి మహిళలకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబాలకి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ,ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటి లింగమ్మ లు పాల్గొని మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ,పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన పట్టణ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులు గా రుద్రాక్ష యాదయ్య, ఉపాధ్యక్షులు గా గౌరీదేవి మధుసూదన్, తెలకలపల్లి శ్రీను, కార్యదర్శి గా దండెంపల్లి సరోజ సహాయ కార్యదర్శి గా రుద్రాక్షి రామచంద్రు, గోగుల నర్సమ్మ, మరో 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరీదేవి మధుసూదన్ తెలకపల్లి శ్రీను గోవుల నరసమ్మ పనస చంద్రయ్య మొగిలిపాలెం ఇందిరా, కడారి నరసింహ, రుద్రాక్ష శేఖర్, సిరిశాల గిరి కుమార్, ప్రసాద్, యాదయ్య,పద్మ, పెద్ద యేసయ్య, పార్వతమ్మ, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ పండుగ..ఈద్గా వద్ద చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన నల్లగొండ జిల్లా ఎస్పీ

### బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణం లో జరుపుకునేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు

### బక్రీద్ పండుగ సందర్భంగా సామరస్య వాతావరణాన్ని కాపాడాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, మే 27 (వార్తా వేదిక సూర్య )

బక్రీద్ పండుగను పురస్కరించుకొని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద చేపట్టిన ఏర్పాట్లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. ప్రార్థనలకు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. పండుగ సందర్భంగా సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, యువత సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సీఐ ఆది రెడ్డి, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్,డిప్యూటీ మేయర్ ఆమేర్,కార్పొరేటర్స్,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ..ఈద్గా వద్ద చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన నల్లగొండ జిల్లా ఎస్పీ

### బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణం లో జరుపుకునేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు

### బక్రీద్ పండుగ సందర్భంగా సామరస్య వాతావరణాన్ని కాపాడాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, మే 27 (వార్తా వేదిక సూర్య )



బక్రీద్ పండుగను పురస్కరించుకొని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద చేపట్టిన ఏర్పాట్లను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. ప్రార్థనలకు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. పండుగ సందర్భంగా సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, యువత సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బి సీఐ ఆది రెడ్డి, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్,డిప్యూటీ మేయర్ ఆమేర్,కార్పొరేటర్స్,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# ప్రజా సంస్కృతి ఉత్సవాలు జయప్రదం చేయండి

## కట్ట నరసింహ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి

నల్లగొండ బ్యూరో, మే 27 (వార్తా వేదిక సూర్య )

ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ మాట్లాడుతూ..జూన్ 8 నుండి 20 వరకు ప్రజా సంస్కృత ఉత్సవాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అంతరించిపోతున్న జానపద గ్రామీణ కలలను కాపాడుకోవడం కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రతి గ్రామాన ప్రజా సంస్కృతి ఉత్సవాలు నిర్వహించడం కళాకారుల కర్తవ్యం గా ముందుకెళ్లాలని, అదేవిధంగా వృత్తి కళాకారులకు జీవన ఉపాధి కల్పించుట కొరకు కళాకారులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంస్కృతిక ఉత్సవాలలో జానపద కళాకారులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ప్రజానాట్యమనలి జిల్లా అధ్యక్షులు కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి,కుమ్మరి శంకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాద సైదులు, అమరగంటి ఐలయ్య, పల్లె ప్రసాద్,చిలుకూరు బిక్షం, చింతల విజయ, మేడి అంజమ్మ, జిల్లా కమిటీ సభ్యులు దండు శంకర్, పున్నం శ్రీను, పగిళ్ల యాదయ్య, మాధవి, దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అకడమిక్ గ్రంథాలయాల్లో ఐసీటీ అప్లికేషన్స్ పై నూతన గ్రంథం విడుదల

నల్లగొండ బ్యూరో, మే 27 (వార్తా వేదిక సూర్య )



డాక్టర్ సుంకరి రాజారామ్, డాక్టర్ చేగోని రవికుమార్ సంయుక్తంగా రచించిన "ఐ .సి.టి. అప్లికేషన్స్ ఇన్ అకాడమిక్ లైబ్రరీస్ ఆఫ్ తెలంగాణ " అనే నూతన గ్రంథాన్ని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హైదరాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యారంగంలో సమాచార సాంకేతికత వినియోగం ఎంతో కీలకమని, తెలంగాణలోని అకడమిక్ లైబ్రరీల అభివృద్ధికి ఈ పుస్తకం దోహదపడుతుందని అన్నారు. డిజిటల్ యుగంలో లైబ్రరీలు ఆధునీకరణకు ఇది మార్గదర్శిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రచయితలు డాక్టర్ సుంకరి రాజారామ్ ( ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అటానమస్ నల్గొండ), డాక్టర్ చేగోని రవికుమార్ మాట్లాడుతూ, తెలంగాణలోని అకడమిక్ లైబ్రరీల్లో ఐసీటీ వినియోగం, సవాళ్లు, అవకాశాలను ఈ పుస్తకం లో వివరంగా చర్చించామని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, లైబ్రేరియన్లకు ఇది ఉపయోగపడే సూచనా గ్రంథం గా రూపొందించినట్లు వారు వివరించారు. శాసనమండలి కార్యదర్శి డాక్టర్ వి. నరసింహచార్యులు ఈ పుస్తకాన్ని రచించిన డాక్టర్ సుంకరి రాజారామ్, డాక్టర్ చేగోని రవికుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యారంగ ప్రముఖులు, లైబ్రేరియన్లు, పరిశోధకులు పాల్గొన్నారు.

# దేవరకొండ లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

## తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య పార్టీ జెండా ఆవిష్కరించడం హిందీ జరిగినది

దేవరకొండ మే 27 (వార్తా వేదిక సూర్య):-



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మహానాడు వేదికగా ప్రతి సంవత్సరం మే 27, 28, 29 తేదీలలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎప్పటిలాగే ఈసారి కూడా జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడానికి కొన్ని కారణాల దృష్ట్యా ఘనంగా నిర్వహించలేక వర్చువల్ కార్యక్రమాల ద్వారా నిర్వహించుకుంటున్నామని, దానిలో భాగంగా బుధవారం దేవరకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు వ స్కుల కృష్ణయ్య జెండా ఆవిష్కరణ చేసి పార్టీ సంబరాలు నిర్వహించుకోవడం జరిగిందని, గురువారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.నందమూరి తారరామారావు తెలుగుదేశం పార్టీని ఏ ఆశయంతో స్థాపించారో, ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రస్తుత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీని తెలుగు ప్రజలే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విధంగా నడిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,బ్రహ్మ చారి, కోతి అమరేందర్ రెడ్డి,ఉప్పల రమేష్ ,డాక్టర్ విజయ్ కుమార్ ,గార్లపాటి శ్రీను,సీత సీతారాములు యాదవ్, బోడ దనయ్య యాదవ్, ఏలేటి నరసింహ,దొడ్డి శ్రీను , పెద్దన్న , సాలయ్య,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# నల్లగొండ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్ సేవలు అందించాలని సూచన. శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశం..

నల్లగొండ బ్యూరో, మే 27 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిపాలన, శాంతి భద్రతల నిర్వహణ, నేర నియంత్రణ చర్యలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో నమోదైన వివిధ కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేస్ డైరీలు, పెండింగ్ కేసుల వివరాలు, కోర్ట్ డిస్పోజల్ రికార్డులు, వారంట్ అమలు స్థితి తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. క్రైమ్ ప్రాపర్టీ రూమ్‌లో భద్రపరిచిన కేసు సంబంధిత వస్తువులు, స్వాధీనం చేసుకున్న సామగ్రి, వాహనాల నిర్వహణను తనిఖీ చేసి వాటిని శాస్త్రీయ పద్ధతిలో భద్రపరచాలని సూచించారు. కోర్ట్ రికార్డ్ రూమ్ నిర్వహణను పరిశీలించి కేసు పత్రాలు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.

స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, వాష్ రూమ్‌లు, మెన్ బ్యారెక్, సిబ్బంది విశ్రాంతి గదులు, తాగునీటి సదుపాయాలను పరిశీలించి సిబ్బందికి మెరుగైన వాతావరణం కల్పించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది కిట్, యూనిఫామ్, ఆయుధాల నిర్వహణ, డ్యూటీ నిర్వహణ తీరు, హాజరు పుస్తకాలను కూడా పరిశీలించారు. శాంతి భద్రతల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ, రాత్రి వేళల్లో బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ పార్టీలు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థలు, బస్టాండ్‌లు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలపై తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, జూదం, అక్రమ మద్యం, ఈవ్‌టీజింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మహిళా సంబంధిత ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత పెంచి నేర నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ పేర్కొన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచాలని, గ్రామాలు, కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు, స్టేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎస్పీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డ్ లు ప్రకటించారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పి వెంట డిఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, ఎస్బి సీఐ ఆది రెడ్డి, డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్, 2 టౌన్ ఎస్.ఐ సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ.. పటిష్ట భద్రతా ఏర్పాట్లు



## పోలీస్ సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించిన అడిషనల్ ఎస్పీ రమేష్..

నల్లగొండ బ్యూరో, మే 27 (వార్తా వేదిక సూర్య )

బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రమేష్ పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగ వేళ ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా అన్ని మసీదులు, ఈద్‌గాహ్‌లు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, మార్కెట్ ప్రాంతాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రార్థనల సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిరంతర నిఘా ఉంచాలని, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐటీ కోర్ విభాగాన్ని అప్రమత్తం చేశారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే డయల్--100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ బ్రీఫింగ్ లో 2 టౌన్ సిఐ రాఘవరావు, 1 టౌన్ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విబి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి



## వారం వారం బిల్లులు చెల్లించి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

దేవరకొండ మే 27 (వార్త వేదిక సూర్య ):-

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పొట్టగొట్టే వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్య లు కంబాలపల్లి ఆనంద్ కోరారు

బుధవారం రోజున చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో పని ప్రదేశంలో కూలీల సమస్యలు తెలుసుకొని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ . మాట్లాడుతూ యూపీఏ-1 కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో సామాజిక భద్రత, వలసల నివారణలో భాగంగా, కమ్యూనిస్టు పార్టీలు పోరాడి సాధించిన జాతీయ ఉపాధి ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పథకం పేరుతో ఉపాధి కూలీల పొట్టగొట్టే చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ చట్టానికి వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఉపాధి కూలీలకు పని ప్రాంతాల్లో కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం శోచనీయమన్నారు.

ప్రథమ చికిత్స కిట్టులు లేకుండా, టెంట్లులేకుండా వ్యవసాయ కూలీలతో పనులు చేయించుకుంటున్నారన్నారు. ఐరిష్ పేరుతో పని ప్రదేశంలో సిగ్నల్ రాకపోవటంవల్ల పని ప్రదేశంలో నుండి అందరు ఇంటికి పోవటం జరుగుతుంది కొంతమంది కూలీలకు ముఖము పోటోవ్ రాకపోవటం నానా రకాలుగా ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మూడు నాలుగు గంటలు పని చేసిన తర్వాత ఐరిష్ రాకుంటే ఉపాధి కూలీలను ఇంటికి పంపుతున్నారని, ప్రత్యామ్నాయ మార్గాలు లేకుండా పని చేసిన తర్వాత కూడా ఇంటికి పంపడం చాలా దుర్మార్గం అన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు పని చేస్తున్నప్పటికీ కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సార్లు ఫోటోలు తీయడం వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాఫ్ట్వేర్ ప్రాబ్లం తో ఫోటోలు మ్యాచ్ కాకపోవడం వల్ల కార్మికులు పని నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ కే వై సి పేరుతో జాబ్ కార్డు తొలగించటం కొత్తగా పని కార్డు కోసం అప్లై చేస్తున్న వారికి జాబ్ కార్డు ఇవ్వడం లేదని కేవలం ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ అయిన వారికి మాత్రమే ఇస్తామని సమాధానం చెబుతున్నారని, ఇది కార్మికుల పొట్ట కొట్టడమేనని అన్నారు. గత పది సంవత్సరాలుగా గడ్డపారలు, పారులు, తట్టలు లాంటి పనిముట్లు ఇవ్వడం లేదని వెంటనే వాటిని ఇవ్వాలని పని అడిగిన వెంటనే పనులు చూపాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా కూలీలపై కక్షగట్టి ఆ చట్టాన్ని రద్దుచేసి పీబీజీ రాంజీ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. గత చట్టంలో కార్మికులకు ఉన్న సౌకర్యాలను ఈ చట్టంలో రద్దు చేసింది అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇస్తే రాష్ట్రం 10% నిధులు ఇచ్చేది అన్నారు. కొత్త చట్టంలో కేవలం 60 శాతం మాత్రమే కేంద్రం ఇస్తుందని చెప్పడం ఉపాధి కూలీలను నట్టేట ముంచడమేనన్నారు. గత 12 సంవత్సరాలుగా బడ్జెట్లో ఉపాధిహామీ పథకానికి నిధులు కోత పెడుతూ వస్తుందన్నారు. ఈ బడ్జెట్లో ఆరు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపాధి కల్పించే బాధ్యతనుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటుందన్నారు. పేదల పుట్టగొట్టే చట్టాన్ని తీసుకొచ్చిన బిజెపి ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కూలీలందరూ బిజెపి తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కొత్త జాబ్ కార్డు వెంటనే ఇవ్వాలని వారం వారం పేమెంట్ విడుదల చేయాలని రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు రావుల వెంకటమ్మ సత్తమ్మ స్వాతి నలగంటి ముత్యాలు కాశమ్మ చాట్ల ఎల్లయ్య చెరుకు రంగయ్య పి పుష్పలత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# పిడుగు పడి గేదె మృతి

దేవరకొండ మే 27 ( వార్త వేదిక సూర్య ):-

కొండమల్లేపల్లిలో పిడుగు పడి ఒక గేదె మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన నల్లగాసు మల్లేష్ కు చెందిన గేదెను ఇంటివద్ద కట్టేశాడు.ఉరుములు మెరుపులతో కూడిన బారీ వర్షం రావడంతో తెంపుకొని బయటకెళ్ళింది. అదే సమయంలో ఉరుములు మెరుపులతో కూడి పిడుగు పడటంతో గేదె మృతి చెందిందని మల్లేష్ తెలిపాడు. గేదె లక్ష యాభై వేల రూపాయల విలువ చేస్తుందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు కోరాడు.

# దాడులు కొండమల్లి మండల కేంద్రంలో విత్తనాల దుకణాలపై విజిలెన్స్

దేవరకొండ మే 27 (వార్త వేదిక సూర్య ):-



బుధవారం రోజు కొండమల్లేపల్లి మండలం కేంద్రంలో విజిలెన్స్ వారు మండల కేంద్రంలో గల విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీ చేపట్టినారు. దుకాణాల్లో అందుబాటులో ఉన్న విత్తనాలకు సంబంధించి అన్ని రసీదులను పరిశీలించి, రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా లైసెన్స్ కలిగిన దుకాణాలను దుకాణాలలోనే విత్తనాలు కొనాలని అలాగే వారు కొన్న విత్తనానికి రసీదు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళలో ఊర్లలో తిరిగి విత్తనాలు అమ్మేవారి నుంచి విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని రైతులకు సూచించారు. విత్తన డీలర్లు నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే వారిపైన చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ గౌస్ పాషా మండల వ్యవసాయ అధికారి జానకిరాము తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకులను పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మే 27 (వార్త వేదిక సూర్య ):-



ద్విచక్ర వాహనంపై నుండి ప్రమాదవశాత్తు గాయపడిన చందంపేట మండలం, కంబాలపల్లి గ్రామానికి చెందిన బుడిగపాక ఇద్దయ్య కుమారుడు పవన్ గారిని, దేవరకొండ మండలం శేరిపల్లి పెద్ద తండాకు చెందిన యువకుడు మరియు చందంపేట మండలం, చీత్రియాలకు సంబంధించిన వారు హైదరాబాద్ బిన్ రెడ్డి లైఫ్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్ కి వచ్చి క్షతగాత్రులను పరామర్శించి, వైద్యులను మెరుగైన చికిత్స అందించాలని కోరిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వారితో పాటు చందంపేట మాజీ ఎంపీపీ ఏడుపుల గోవింద్ యాదవ్ మరియు కోరుట్ల మాజీ సర్పంచ్ దొండేటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి అనసూయమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు డ పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

దేవరకొండ మే 27 (వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన దొడ్డి సుధాకర్ (టీచర్) తల్లి అనసూయమ్మ మరణించిన విషయం తెలుసుకొని బుధవారం నాడు కొండమల్లేపల్లి లో సాగర్ రోడ్డులో గల వారి స్వగృహంలో అనుసుయమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి , పిఎసిఎస్ డైరెక్టర్ శంకర్ నాయక్ జి శివ తదితరులు పాల్గొన్నారు

# హాకా వరి ధాన్యం కేంద్రం విజయవంతంగా ముగిసింది

నాంపల్లి మే 27 (వార్త వేదిక సూర్య)

నలగొండ జిల్లా నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామంలో హక దొడ్డు సన్నాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ గాలెంక విజయ్ కుమార్ తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ దొడ్డు రకం వరి ధాన్యం 62 లారీలు 441 రైతుల దగ్గర నుంచి 17735. 60 క్వింటాలు కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. సన్నాలు ధాన్యం 1 లారీ 10 మంది రైతులు 280.80 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లారీ ట్రాన్స్పోర్ట్ వెంకటరమణ, లారీ ట్రాన్స్పోర్ట్ సబ్ కాంట్రాక్టర్ రాజలింగం, కమిటీ సభ్యులు డాక్టర్ గాలెంక ఇందిర, భవాని బూచపమ్మ వెంకటమ్మ రైతులు హామాలీలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ మే 27 (వార్త వేదిక సూర్య ):-


బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు

## చిన్నారులను ఆశీర్వదించిన గ్రామ పెద్దలు



**వలిగొండ:మే 27 (వార్తా వేదిక సూర్య) :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ గ్రామ వార్డు సభ్యులు, సమాజ సేవకులు సలిగంజి స్వామి కుమార్తె భవ్య శ్రీ, కుమారుడు ఫణీంద్ర కుమార్ ల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ముద్దాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలిగంజి పృద్వి, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు పోలేపల్లి రమేష్, కారోబార్ వనం జనార్ధన్, వార్డు సభ్యులు నీలం నరేష్, సీనియర్ పాత్రికేయులు నీలం నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలబోయిన గోపాల్, సలిగంజి రాం మల్లయ్య, మార్కెట్ యార్డ్ ఇన్చార్జి వల్లమల్ల సైదులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి



**మోత్కూరు, మే 27 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో పాత బస్టాండ్,ఎస్.బి.ఐ. అంబేద్కర్ చౌరస్తా ప్రదేశాలలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఈ మేరకు సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య,కమీషనర్ సతీష్ కుమార్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ పట్టణంలో ఆయా ప్రాంతాలలో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ టాయిలెట్స్ పై ఇచ్చిన వినతిపై చైర్ పర్సన్, కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం, గీత పని వారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, స్థానిక నాయకులు గొలుసుల యాదగిరి, తాడూరి లక్ష్మీ నర్సయ్య, నిలిగొండ అశోక్, వెంకటేశ్వర్లు, ఎడ్ల ఆనంద్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్ష చేస్తాననడం ఎమ్మెల్యే అసమర్ధతకు నిదర్శనం



**మోత్కూరు, మే 27 ( వార్త వేదిక సూర్య):** రాజన్న గూడెం నుండి మోత్కూరు అసంపూర్తిగా ఉన్న 2 కిలోమీటర్ల రోడ్డును కాంట్రాక్టర్ అధికారులు పూర్తి చేయకపోవడంతో జూన్ 5న స్థానిక అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే ప్రతి పక్ష నాయకునిగా నిరాహార దీక్ష చేస్తాననడం ఆయన అసమర్ధతకు నిదర్శనమని మార్కెట్ కమిటీ చైర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారులు కూడా ఎమ్మెల్యే మాట వినకుండా దీక్ష చేస్తే తప్ప రోడ్డు వేయలేని పరిస్థితి ఉందంటే మండలంలో అన్ని కార్యాలలో ఇదే పరిస్థితి ఉన్నదన్నటానికి అర్థమవుతుందన్నారు. ఈ రోడ్డు విషయంలో ఇప్పటికీ ఇద్దరు ముగ్గురు కాంటాక్ట్ వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అన్నారు.

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చామల కిరణ్ కుమార్ రెడ్డిని నియమించాలి

**- ఎండి సమీరుద్దీన్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్**



**మోత్కూరు, మే 27 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీరుద్దీన్ అన్నారు.బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ స్థాయి నుంచి రాజకీయ ప్రస్తావాన్ని ప్రారంభించిన కిరణ్ కుమార్ రెడ్డి పార్టీ కోసం అహర్నిశలు నిరంతరం శ్రమిస్తూ ప్రజల నాయకుడిగా ఎదిగారని తెలిపారు. భువనగిరి ఎంపీగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామస్థాయి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని అన్నారు.ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ధైర్యంగా ప్రశ్నించి ప్రజలకు నిజాలు తెలియజేసిన సమర్థవంత నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డినేనని తెలిపారు. ప్రస్తుతం కూడా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు.యువతలో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెంచుతూ రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకున్న నాయకుడిగా ఆయన ఎదిగారన్నారు.అలాంటి ప్రజానాయకుడిని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయగల సామర్థ్యం చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఉందని సమీరుద్దీన్ పేర్కొన్నారు.

# హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు





**మహేశ్వరం మే 27 వార్త వేదిక సూర్య**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఫార్మాసిటీ వద్దు ఫ్యూచర్ సిటీ ముద్దు అని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,కి ఆదేశానుసారం ఫ్యూచర్ సిటీ పేరు మారుస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసిన హరీష్ రావు, దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్,ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ ,మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్,కర్రోళ్ల చందు ముదిరాజ్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, సురేష్ నాయక్ , పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ సునీత ఆధ్య నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, కొమురయ్య, మంత్రి బాల్రాజ్, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం మండల మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్ సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శి గణేష్, గట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎర్ర యాదగిరి, మన్సాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ డి తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దశరథ్ నాయక్, సేవియా నాయక్, హరి సింగ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, బిచ్య నాయక్, శీను నాయక్, ఉప్పుగడ్డ నాయకులు వినోద్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**మోత్కూరు, మే 27 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు గ్రామంలో బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలపాలై మృతి చెందారు. గ్రామస్థులు,పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం ఈ ప్రమాదంలో పాలడుగు గ్రామానికి చెందిన ఎడ్ల శేఖర్ (30) తీవ్రంగా గాయపడ్డాడు చికిత్స కోసం హైదరాబాద్ కు తరలిస్తుండగా మృతి చెందాడు.మహబూబాబాద్ వైపు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఎర్టిగా కారు (టీఎస్ 25 జీ 2513) పాలడుగు గ్రామ సమీపానికి చేరుకోగానే, సర్వీస్ రోడ్ నుంచి మెయిన్ రోడ్డుపైకి ఎక్కుతున్న టూ వీలర్‌ను ఢీకొట్టింది. ఈ వేగానికి బైక్‌పై ఉన్న శేఖర్ రోడ్డుపై పడిపోగా తీవ్ర గాయాలపా లయ్యాడు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. గాయపడిన శేఖర్‌ను 108 లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గ మద్యంలో మృతి చెందాడని తెలిపారు. పాలడుగులో సరైన హెచ్చరిక బోర్డులు, రోడ్డు సూచికలు ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమాయకుల ప్రాణాలు ప్రమాదం లో పడుతున్నాయంటూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాలడుగు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇక్కడ సరైన సైన్ బోర్డులు లేవు స్పీడ్ బ్రేకర్లు లేవు రాత్రివేళల్లో లైటింగ్ కూడా సరిగా ఉండదు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరిగాయని, అయినప్పటికీ అధికారులు కేవలం చూసీ చూడనట్టే వ్యవహరిస్తున్నారని అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నథాధి కారులు స్పందించి పాలడుగు గ్రామం వద్ద తక్షణమే హెచ్చరిక బోర్డులు, స్పీడ్ నియంత్రణ చర్యలు, రోడ్డు భద్రతా ఏర్పాట్లు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై మృతుని తల్లి యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.



## కాశవాడలో కరెంటు స్తంభాలు బిగింపు



**మోత్కూరు, మే 27 ( వార్త వేదిక సూర్య):** మున్సిపల్ కేంద్రంలోని 10 వార్డు పరిధిలో కాశవాడ లో కరెంటు స్తంభాలు, వీధిలైట్లు లేక తాము ఇబ్బం దులు పడుతున్నారని ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో తమ దృష్టికి రాగానే ఎన్నికల గెలవగానే కరెంటు స్తంభాలు వీధిలైట్లు మరమ్మత్తులు వేయిస్తానని హామీ ఇచ్చినట్లు ఆ వార్డు కౌన్సిలర్ నల్ల మధు తెలిపారు. ఈ కాలనీలో నెలకొన్న ఈ సమస్యను మున్సిపల్ కమీషనర్, విద్యుత్ అధికారులతో చర్చించి బుధవారం ఈ సమస్యను పరిష్కరించినట్లు మదు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రభాకర్ రెడ్డి , లైన్ మెన్ జాన్ రెడ్డి, బారాస నాయకులు వర్రె రాములు , యశ్వంత్, జటంగి పరశురాములు, దాదే సాబ్ సయ్యద్ ఫకీర్, బడే సాబ్, ఎనుగళ్ళ మల్లయ్య, జంగ శివ, జటంగి అశోక్, నల్ల మహేష్, వార్డ్ ఆఫీసర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 29న జరిగే సన్మాన సభను జయప్రదం చేయండి



**మోత్కూరు, మే 27 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల రాష్ట్ర బీసీ మహిళ కమిషన్ సభ్యురాలుగా నియమితులైన మలిదశ తొలి అమరుడైన శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతను ఈ నెల 29న స్థానిక మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సన్మాన సభ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ అమరుల కుటుంబాలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా పూర్తిగా విస్మరించిదన్నారు. ఈ సన్మాన సభకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ .ముఖ్య అతిథిగా పాల్గొంటారని నియోజకవర్గంతో పాటు మోత్కూరు, అడ్డగూడురు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున కదిలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ళ సోమిరెడ్డి,జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గడ్డం సోమనర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీను, సర్పంచులు చేడే అంబెద్కర్, మునుకుంట్ల నీలకంఠం.తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, వైద్యం టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

**- మే 30వ తేదీన టిఆర్ఎస్ జండా పండుగని విజయవంతం చేద్దాం**




**మొయినాబాద్ మున్సిపాలిటీ మే 27 (వార్తా వేదిక సూర్య ) :**ఉచిత విద్య, వైద్యం టిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం... మే 30వ తేదీన టిఆర్ఎస్ జండా పండుగని విజయవంతం చేద్దాం తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు తెలంగాణ జాగృతి బీసీ విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్ విద్య వైద్యం తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే టీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు అన్నారు బుధవారం నాడు మొయినాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల ఇంచార్జి ఎండీ అన్వార్ ఖాన్, మేకగూడెం బిక్షపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు తెలంగాణ జాగృతి బీసీ విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు తెలంగాణ జాగృతి బీసీ విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్, మాట్లాడుతూ ఈ నెల మే 20వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే మే 30వ తేదీన మొయినాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ జండా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ఉన్నారని వారు తెలియజేశారు తెలంగాణ టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వారు తెలియజేశారు కల్వకుంట్ల కవితమ్మ గారు తీసుకున్నఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం,సామాజిక న్యాయం, హామీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీలో కష్టపడే వాళ్లకు సంసిద్ధ స్థానము ఉంటుందని వారు గుర్తు చేశారు 30వ తేదీన జరుగు ఈ కార్యక్రమం జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

తెలంగాణ రక్షణ సేన మొయినాబాద్ మున్సిపాలిటీ నాయకులు షేక్ మహ్మద్ నూర్ భాయ్, తెలంగాణ జాగృతి మొయినాబాద్ మండల అధ్యక్షులు సంగేరి నాగేష్, తెలంగాణ రక్షణ సేన యూత్ అధ్యక్షులు పవన్,తెలంగాణ రక్షణ సేన మొయినాబాద్ మండల నాయకులు చాకలి విక్రం, కావలి శ్రీను ముదిరాజ్,బొక్క సురేందర్ రెడ్డి బొక్క రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మలని రాజు, చాకలి వినోద్ కుమార్, గాండ్ల సంతోష్ కుమార్,బోడ భాస్కర్, నాగారం కృష్ణ యాదవ్, పెద్దింటి శ్రీశైలం ముదిరాజ్, కావలి అమర్ యాదవ్, ఎండి అలీ, ఎండి ఇనాయత్, ఎండి ఏయా,ఎండీ రాఫిక్, షేక్ మమ్మద్ అమిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 2 సంచిక : 8
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
గురువారం,
మే 28, 2026

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతమ్మ



మోత్కూరు, మే 27 ( వార్త వేదిక సూర్య): బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు బాలికల అభివృద్ధికి సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతమ్మ పిలుపునిచ్చారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కొత్త బస్టాండ్ లో ఫోక్సో యాక్ట్ , బాల్య వివాహాలు, భ్రూణ హత్యలపై కళా జాతర బృందం చే ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహ రహిత తెలంగాణ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బాల్య వివాహ నిషేధం చట్టం 2006 పై అనుసరించి బాల్య వివాహాల నిషేధానికి కృషి చేయ వల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సునీత, జయశ్రీ, నర్సమ్మ, సుమలత, మంజుల ,నిర్మల, యాకలక్ష్మి , సంగీత, శోభ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో గేదె మృతి



**మోత్కూరు, (అడ్డగూడూరు): మే 27 (వార్త వేదిక సూర్య) :** విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన అడ్డగూడూరు మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఎం.డి అబ్దుల్ కాలిక్ అనే రైతు గేదె మేత కోసం చెరువు కట్ట పక్కన మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైరు తగిలి మృతి చెందింది. గేదే మృతి చెందడంతో రైతు కన్నీరుమున్నీరయ్యారు. గేద విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని, ప్రభుత్వపరంగా తనకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని కోరారు.

# మహేశ్వరం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా మునగపాటి నవీన్



**మహేశ్వరం మే 27 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండల సర్పంచ్ సభ్యుల ప్రత్యేక సమావేశం మండల పరిధిలోని అమీర్పేట గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని 18 గ్రామాల సర్పంచులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో మండల సర్పంచ్ల ఫోరం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచులు మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ని ఏకగ్రీవంగా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన సర్పంచులందరూ ముక్తకంఠంతో నవీన్, అభ్యర్థిత్వాన్ని ఆమోదించడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఎండి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్ ,ని ప్రధాన కార్యదర్శిగా నాగారం సర్పంచ్ బండారి లింగంముదిరాజ్,ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ఆధ్యాంతం ఉల్లాసపరితమైన వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, తో పాటు అమీర్పేట్ సర్పంచ్ పోతుల మల్లమ్మ, నాగారం సర్పంచ్ బండారి లింగంముదిరాజ్, గట్టుపల్లి సర్పంచ్ ఎర్ర శంకరయ్య, ఆకన్పల్లి సర్పంచ్ కాట్రవ జ్యోతి కుమార్, దిలావర్ గూడా సర్పంచ్ సభావాత్ శత్రు నాయక్, మంజుల అభిబుల్లా సర్పంచ్ శ్రీ జగదీష్ కుమార్, కల్వకోల్ సర్పంచ్ ఉండాలి లక్ష్మమ్మ, కేసి తండా సర్పంచ్ శ్రీమతి సుజాత మోతిలాల్ నాయక్, మాణిక్యమ్మ కూడా సర్పంచ్ జిన్నేపల్లి పద్మకృష్ణ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ కాట్రావత్ భామిని దేవుల నాయక్, పోరండ్ల సర్పంచ్ జయమ్మ కృష్ణయ్య, సిరిగిరి పురం సర్పంచ్ కృష్ణవేణి శ్రీనివాస్, ఎండి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్, దుబ్బచెర్ల సర్పంచ్ ఏరువా లిల్లీ మేరీ సిల్వరెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంబోతు రాజు నాయక్, సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, పి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు శ్రీ థామస్ రెడ్డి , మహేశ్వరం ఉపసర్పంచ్ జోరల రమేష్ , మహేశ్వరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్,ని సన్మానించరు .

# మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 137వర్ధంతి



**మహేశ్వరం మే 27 వార్త వేదిక సూర్య**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో భారత దేశం మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 137 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్,ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ ,మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్,కర్రోళ్ల చందు ముదిరాజ్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, సురేష్ నాయక్ , పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ సునీత ఆధ్య నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, కొమురయ్య, మంత్రి బాల్రాజ్, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం మండల మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్,సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శి గణేష్, గట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎర్ర యాదగిరి, మన్సాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ డి తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దశరథ్ నాయక్, సేవియా నాయక్, హరి సింగ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, బిచ్య నాయక్, శీను నాయక్, ఉప్పుగడ్డ నాయకులు వినోద్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# మహిళా వారోత్సవాల్లో మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం

**మహేశ్వరం మే 27 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలో మే 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం మండల సమాఖ్య ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్ఈఆర్పి, కార్యక్రమాలపై ఏపీఎం,సంతోష్ కుమార్ సమీక్ష నిర్వహించారు. మండల సమాఖ్య ప్రగతి నివేదికను చదివి వినిపించడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్.ఎచ్.జి లు, బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాలు, ఎం ఎఫ్ ఎం ఇ లోన్లు, మైక్రో ఎంటర్ప్రైజెస్, వ్యక్తిగత ఉపాధి కార్యక్రమాల లక్ష్యాలపై చర్చించి మండల స్థాయి ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ శారదమ్మ,మహిళలపై పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన పిఓఎస్హెచ్ చట్టం గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు మరియు మహిళా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, సీసీలు పాల్గొన్నారు.



# బండి భగీరథ్ సీన్ రికన్స్ట్రక్షన్ నిర్వహించిన పోలీసు అధికారులు

**మొయినాబాద్ మే 27 (వార్తా వేదిక సూర్య ):** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా కొనసాగుతున్న బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు విషయంలో పోలీసులు సీన్ రికన్స్ట్రక్షన్ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాశీంబౌలి సమీపంలో గల అరస్య ఫామ్హౌస్లో గత మూడు నెలల క్రితం బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ స్నేహితులతో పాటు ఓ మైనర్ బాలికతో ఈ ఫామ్ హౌస్కు వచ్చినట్లు సమాచారంతో పోలీసులు బుధవారం బండి భగీరథి అరస్య ఫామ్ హౌస్ను సందర్శించారు. మధ్యాహ్న సమయం 1.30 గంటల ప్రాంతంలో ఈ ఫామ్ హౌస్కు పోలీసు బృందం బండి భగీరథి అరస్య ఫామ్లోకి ఎంట్రీ ఇచ్చారు. దాదాపు గంటన్నర సమయం అరస్య ఫామ్ హౌస్లో సీన్ రికన్స్ట్రక్షన్ నిర్వహించి తిరిగి మూడు గంటలకు ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ నగరానికి బండి భగీరథ్ పోలీసులు తరలి వెళ్లారు. అరస్య ఫామ్ హౌస్లో సీన్ రీకన్స్ట్రక్షన్ నిర్వహిస్తున్న సమయంలో పోలీసుల బృందంతో పాటు మరో నలుగురు మహిళలు వచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో సంచలనంగా కొనసాగుతున్న బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు మొయినాబాద్ మండలం కాశీంబౌలిలో సీన్ రికన్స్ట్రక్షన్ నిర్వహిస్తున్నట్లు పలువురు తెలుసుకోవడంతో మొయినాబాద్ మండలంలోనే ఈ సంఘటన చోటు చేసుకుందా అని ఆశ్చర్యపోయారు. హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నో ఫామ్ హౌస్, రిసార్టు ఇక్కడ ఉండడం ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ఎవరికి అర్థం కావడం లేదని ఆశ్చర్యపోతున్నారు. బండి భగీరథ్ సీన్ రికన్స్ట్రక్షన్ సమయంలో ఫామ్ హౌస్లోకి ఎవరిని అనుమతించలేదు.





# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం మే 27 వార్త వేదిక సూర్య** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ డివిజన్ పరిధిలోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీలో రూ.11 లక్షల 65 వేలలి వ్యయంతో, 110 మీటర్ల పొడవుతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉన్నాము. చేపడుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ హరిని, ఏ ఈ సౌమ్య, వర్క్ ఇన్స్పెక్టర్ స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**